# కర్నూలు । నంద్యాల వార్త




## మూడుచోట్ల కోవిడ్ జెఎన్.1 టెస్టులు అందుబాటులో..



**కర్నూలు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్తః**
ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల హెచ్ఓడిలతో ఆరోగ్యశ్రీ, ఈహాస్పుటల్‌లపై ఆసుప త్రి సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ ఆల్ ఇండియాలోనే నాల్గవర్యాంకు ఆంధ్రప్రదేశ్ నం.1గా 100 శాతం ఈ హాస్పిటల్ ఇంప్లిమేంటేషన్ చేసినందుకు సంబంధించిన హెచ్ఓడిలను అభినందించారు. రాష్ట్రంలో కోవిడ్ జెఎన్-1 కేసులు పెరుగుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బందికి అదేశాలు జారీచేశారు. ఆసుపత్రిలో మూడు చోట్ల కోవిడ్ జెఎన్-1 టెస్టులు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. అందులో పిడియాట్రిక్ 2, పల్మనాలజీ 3, ఎఫ్ఎంసి కోవిడ్ జెఎన్1 విభాగాలలో ఆర్‌టిపిసిఆర్ టెస్టులను ప్రతిరోజు 100 నుండి 200 ఆర్‌టిపిసిఆర్ టెస్టులు చేయాలని సంబంధిత హెచ్ఓడిలకు తెలిపారు. ఆసుపత్రిలోని ఎఎంసి విభాగానికి రోగులకు బలోపేతం చేయడానికి 5 మంది డాక్టర్లతో కూడిన ఆ కమిటీని ఎఎంసిలో రోగులకు ఉన్నతస్థాయిలో సేవలందించడానికి ఏ పరికరాలను కావాలో ఏఏ వసతులు కావాలో వివరాలు మూడురోజుల్లో నివేదిక అందించాలని కమిటీ సభ్యులను అదేశించారు. ఆసుపత్రిలోని వచ్చే క్వాజువాలిటిలో, రెడియాలజీ, గైనిక్ విభాగాలలో వివిధ అసిస్టెంటు ప్రొఫెసర్లు నైట్ డ్యూటిలో అందుబాటులో ఉండేలా మిగతా విభాగాల్లో అసిస్టెంటు ప్రొఫెసర్లు నైట్ డ్యూటిలో అందుబాటులో ఉండాలని అనంతరం అకస్మిక తనిఖీ నిర్వహించి ఒకవేళ లేనిచో వారిపై, హెచ్ఓడిలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కొన్ని అత్యవసర సేవా విభాగాల్లో ఎంసిహెచ్, ఎఎంసి వార్డులకు ప్రతే ్యక అధికారిని నియమించినట్లు తెలిపారు. ఈకార్య క్రమానికి కర్నూలు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ హరిచరణ్, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటిసి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, హెచ్ఓడిస్ డా.శ్రీలక్ష్మి బాయ్, డా.రాధరాణి, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే మాకొద్దు.. రైతులు ఆందోళన..!

**- రాస్తారోకోతో స్థంభించిన ట్రాఫిక్**



**ఆస్పరి, డిసెంబరు 26, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే మాకొద్దు.. అని చిరుమాన్‌దొడ్డి గ్రామ రైతులతో కలిసి సిపిఐ ఎంఎల్ తాలుక నాయకులు ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి నాగేంద్రయ్య, మండల కార్యదర్శి రంగస్వామి, రాజ్‌కుమార్‌లు మాట్లాడుతూ చిరుమాన్‌దొడ్డి గ్రామంలో ప్రభుత్వం చేస్తున్న భూసర్వే సక్రమంగా చేయలేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్క రైతు ఒక ఎకరా పొలం లేకపోవడంతో



2లో

## యువతలో క్రీడోత్సవాన్ని నింపేందుకే.. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు..!

- పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఎ, కలెక్టరు, యంపిలు

**నంద్యాల, డిశంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్ర వ్యాప్తంగా యువతలో క్రీడోత్స వం మరింత పెంచేందుకే ఈక్రీడలు ఏర్పాటు చేశామని యంపి పోచబ్రహ్మానందరెడ్డి జిల్లా కలెక్టరు మనజీర జిలానిసామూన్ ఎంఎల్ఎ శిల్పా రవి చంద్రకిశోరురెడ్డి, లు అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా అడుదాం ఆంధ్ర పోటీలు ఆరంభం అయ్యాయి అందులో బాగంగా నంద్యాలలోని అన్ని మండలాల్లో అన్ని సచివాల యాలోఈ అడుదాం ఆంధ్ర పోటీలు ఆరంభం అయ్యారు నేటి నుండి ఫిబ్రవరి 10వ తేది వరకు ఈక్రీడలు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 1.25లక్షలు మంది క్రీడాకారులు నమోదు చేసుకోగా వీటిని ప్రారంబిం చారు. ఇందులో బాగంగా జిల్లా కేంద్రమైన నంద్యాలల్లో యస్‌పిజి గ్రౌండు నందు అడుదాం ఆంధ్ర పోటీ లను యంపి, పోచా, ఎం ఎల్ ఏ శిల్పా రవితో కలిసి కలెక్టరు లాంచనంగా ప్రారంబించారు యంపి, యంయల్ఎ లు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనము స్వీకరించారు. అనం తరం క్రికెట్ పోటీలను యంయల్ఎ ప్రారంబించారు. క్రీడాకారులు బౌలింగ్ చేయగా యంపి, పోచా, యంయల్ఎ శిల్పారవి, కలెక్టరు బ్యాటింగ్ చేశారు. ఈసందర్బముగా యంపి, యంయల్ఎలు మాట్లా డుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకని జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు పండుగ వాతావణంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ క్రికెట్ పోటీలే కాకుండా వాలీబాల్, కబ్బడీ, బ్యాడ్మిమెటన్‌లను నిర్వహి స్తునా ్నమని చెప్పారు. ఈ ఆడుదాం ఆంధ్రకు జిల్లా నుండి విశేష స్పందన వస్తున్నదని చెప్పారు. ఐదు క్రీడాంశాలలో తలపడేందుకు జిల్లా నుంచి ఒక లక్షల 25వేల మంది పేర్లు నమోదు చేసుకున్నారని









చెప్పారు. అత్యదికంగా క్రికెట్ క్రీడల్లో పేర్లున్నాయని చెప్పారు. క్రీడలు ద్వారా గ్రామ స్థాయి నుండి అరోగ్య కరమైన జీవనశైలిని ప్రోత్సహించడా నికి యువతలో క్రీడా ప్రభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి జాతీయ ,అంతరా జ తీయ క్రీడా వేదికపై పోటీపడేలా తీర్చిదిద్దడము అలాగే క్రీడా స్పూర్తిని పెంపొందిం చము కోసం ఈ క్రీడల యొక్క ప్రదాన లక్ష్యమని వారు చెప్పారు. అనం తరము కలెక్టరు మాట్లాడుతూ క్రీడాకారులో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ అడుదాం అంద్రా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పోటీలు వార్డు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వ హిస్తోందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 1.25 లక్షలమంది పాల్గొం టున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ ఇస్సాకు బాష, జేసి రాహుల్ కుమారరెడ్డి బ్యాటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సు పల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, ఎపిఎసిక్స డిసియల్ డైరెక్టరు శశికళరెడ్డి, బేస్త సంఘం డైరెక్టరు సునీతా కమీషనరు రవిచంద్రరెడ్డి, డిఎస్డి ఓరాజు, జిల్లా పరిషత్ డిప్యూటి

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న మద్రాస్ హైకోర్టు జడ్జి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్26, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలం లోని ప్రముఖ శైవక్షేత్ర మైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను మద్రాస్ హైకోర్టు జడ్జి సి.వి.కార్తీకేయన్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా జడ్జి దంప తులు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా వారిచే శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలను, అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహింపజేశారు. అనంతరం జడ్జి దంపతులను ఆలయ ప్రాంగణంలో గల నందిమండపం నందు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి శ్రీ ఉమామహేశ్వర స్వామి జ్ఞాపికను వారికి అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు జడ్జి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార యక్రమంలో బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి, ఎస్ఐ పి.రామిరెడ్డి, బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, లోకనాథ్, దేవుడు, రాఘవేంద్రశర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 4 జిల్లాల ఎస్పీలతో కర్నూలు రేంజ్ డిఐజి సమీక్ష..

**: ఎన్నికల విధులకు సిద్ధం కావాలన్న డిఐజి సెంథిల్ కుమార్**



**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
ఎన్నికల విధులకు సిద్ధం కావాలని డిఐజి సెంథిల్ కుమార్ ఎస్పీలను ఆదేశించారు. కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో కర్నూలు రేంజ్ డిఐజి యస్. సెంథిల్ కుమార్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి మాట్లాడుతూ ... 2024 లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉద్యోగుల బదిలీల పై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని సెంథిల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల బదిలీలు, ఎన్నికలతో సంబంధం ఉన్నవారు, దీర్ఘకాలంగా ఒకే చోట ఉన్నవారిని ఎన్నికల విధులలో ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. 3 ఏళ్ళుగా ఒకే జిల్లాలో ఉన్నవారిని కొనసాగించకూడదని సూచించిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసుశాఖలోని అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి నుంచి ఎస్సై స్థాయి వరకు మరియు డిప్యూటేషన్‌లలో పని చేస్తున్న వారి ఆయా కాల పరిమితి ని బట్టి కొత్త జిల్లాల ప్రకారం జనవరిలోగా చేపట్టాల్సిన బదిలీల ప్రక్రియపై ఆరా తీసి డిఐజి చర్చించారు. కర్నూలు రేంజ్ పరిధిలో గతంలో విధులు నిర్వహించిన పోలీసు అధికారుల రికార్డులను పరిగణనలోనికి తీసుకోని నివేదికలు సిద్ధం చేసి పారదర్శకంగా బదిలీలు చేపట్టాలన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతోందని, ఎన్నికల సన్నద్ధత , శాంతిభద్రతల పరిరక్షణ పై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు జాగ్రత్తల చర్యలు పాటించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పాల్గొన్నారు.

## భావి భారత పౌరుల దీనావస్థ ముఖ్యమంత్రికి కనిపించడం లేదా?

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 26, ప్రభాతవార్తః**
భావి భారత పౌరుల దీనావస్థ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కనిపించడం లేదా అని టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ విమర్శించారు. మంగళవారం నరసింహులు, రాంబాబు, అనుదీప్ స్థానిక టిడిపి కార్యకర్తలు పాల్గొని బిసి, డిఎన్టి హాస్టల్ పరిస్థితి విద్యార్థుల యొక్క దీనావస్థ ఇబ్బందు లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర ్భంగా వై నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించిన రోజే రాష్ట్రం బాగుపడుతుందని మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు చెప్పడం జరిగింద న్నారు. అదేదారిలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నడిచారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న ముందుచూపు ఏ నాయకుడికి లేదన్నారు. విద్యా ర్థులకు కనీస వసతు, వసతి గృహాలు సరైన సిబ్బంది లేని దౌర్భాగ్యస్థితి వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈపరిస్థితి ఏర్పడిందన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు చలికాలంలో కప్పుకునేందుకు దుప్పట్లు కూడ ఇవ్వలేని ఈచేతకానీ ప్రభుత్వం అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా వసతి గృహాలు నిర్ ్మంచకుండా కేవలం వారిపార్టీకి సంబంధించిన రంగులు వేసుకొని ఈప్రభుత్వం కాలం వెల్లబుచ్చుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్ని బిసి హాస్టళ్లు ఉన్నాయి, ఎంతమంది వార్డున్లు ఉన్నారో ఈ ముఖ్యమంత్రికి తెలియదన్నారు. అనంతరం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో ప్యాపిలి మండల టిడిపి సీనియర్ నాయకుడు కలచట్ల వెంకటేశ్వర్లు అనారోగ్యపరిస్థితి నుంచి కోలుకోలేక మృతిచెందగా టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, వై నాగేశ్వర్‌యాదవ్, నరసింహులు, గండికోట రామసుబ ్బయ్య, రాంబాబు, చల్లా అనుదీప్, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు భౌతికకాయానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు



## రమణీయం మార్లబండ.. ఆంజినేయ స్వామి రథోత్సవం..!

**- స్వామిని దర్శించుకున్న మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి..**



**సజ్జలగుడ్డం(కోసిగి), డిసెంబరు 26, ప్రభాతవార్త**
సజ్జలగుడ్డంతో పాటు పక్క గ్రామాలకు ఇలవేల్పు అయిన మార్లబండ ఆంజినేయ స్వామి రథోత్స వం మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా, రమణీయంగా, కన్నుల పండువగా జరిగింది..సాయం సంధ్య వేళ దినకరుడు కొండల్లో కనుమరు గవుతుండగా ఆంజినేయస్వామి నామ స్మరణతో గ్రామ పొలిమేర పొలాలన్నీ మారుమ్రోగాయి.. ముందుగా సంప్రదాయం ప్రకారం దేవాలయపు మేటీలైన మాజీ సర్పంచ్ విశ్వనాథరెడ్డి, ఇరుపన్న గారి మల్లికార్జున, ఇంటి నుండి పూర్ణకుంభం మేళతాళాలతో రాగా అర్చకులు ఆ కుంభాన్ని స్వీకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కుంభాలు గ్రామం నుండి రావడంతో వాటితో పాటు వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, బెట్టన్నగౌడ్, సత్యనారాయణ దొర వంశస్తులు శ్రీనివాసులుదొర, సింగిల్ విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, కుంభాలతో పాటు స్వామి వారి ఆలయానికి వచ్చారు.. అనంతరం భక్తి శ్రద్దలతో ప్రజలు మార్లబండ ఆంజినేయు స్వామి వారి రథాన్ని ముందుకు లాగారు..వచ్చిన భక్తులు జయ జయ ధ్వనులు పలుకు చుండగా ఆనందోత్స వాల మధ్య భక్తులు అరటి పళ్లను రథంపైకి విసురుతూ 50 మీటర్ల వరకు రథంను లాగి తిరిగి యధాస్థానం లో రథాన్ని ఉంచారు..ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు..ఈ రథోత్స వానికి సజ్జలగుడ్డం సర్పంచ్ జెకె.నరసమ్మ, వైకాపా నాయకులు మాణిక్యరాజు, దళవాయి మంగమ్మ, బుల్లి నరసింహులు, నాడిగేని నాగరాజు, దొడ్డి నరసన్న, వందగల్లు లక్ష్మయ్య, సజ్జలగుడ్డం గ్రామ నాయకులు ముక్కరయ్య, హను మంతరెడ్డి, కురువ మల్లికార్జున, హోళగుంద కోసిగయ్య, తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా రథోత్స వంలో ఏలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసు కోకుండా సిఐ ఎరిసావలి నేతృత్వం లో ఎస్ఐలు సతీష్‌కుమార్, నరేంద్రకుమార్‌రెడ్డి, శ్రీనివాసులుల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు..



## ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

**- గ్రామస్థాయిలో ఉన్న ప్రతిభను కనబరుచుకోవడానికి గొప్ప వేదిక ఆడుదాం ఆంధ్ర ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోనిటౌన్, డిసెంబర్26, ప్రభాతవార్త;**
ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆదోని సబ్‌కలెక్టర్ శివనా రాయణ్‌శర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆదోని మున్సిపల్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన వెలిగించి, వివిధ క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించిన ఖాజా బందేనవాజ్ (అథ్లెటిక్), కబడ్డీ జాతీయ స్థాయి క్రీడాకారిణి శ్రావణి, జాతీయ స్థాయి 100 మీటర్ల పరుగుల క్రీడాకా రుడు మాణిక్యంసాగర్, జాతీయస్థాయిలో 100, 200 మీటర్ల పరుగుల క్రీడాకారుడు షేక్‌సుభాన్ వారిని సన్మానించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ శివనారాయణ్‌శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి రావాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రతిభను కనబరుచుకోవడానికి గొప్ప వేదిక ఆడుదాం-ఆంధ్ర అని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని మండలంలో సుమారుగా 9,086 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకో వడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన వారు మండల, నియోజక వర్గ, జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని చెప్పారు. విద్య, వైద్యంతో పాటు క్రీడల్లో అత్యధిక అవకాశాలు కల్పిస్తున్నది జగనన్న ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రీడా సంబరాలు 47 రోజులపాటు జరుగుతాయన్నారు. ఐదు దశల్లో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేలకు పైగా సచివాల యాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, సుమారు రూ.12 కోట్ల విలువైన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో 5 రోజులపాటు పోటీలు నిర్వహిస్తామని, విజేతలకు మండలస్థాయిలో 12 రోజులు పోటీలు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గస్థాయిలో మరో ఐదు రోజులు పోటీలు నిర్వహించి, విజేతలు జిల్లాస్థాయిలో, ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఏడు రోజుల పాటు జిల్లాస్థాయి, ఆ తర్వాత ఐదు రోజులపాటు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీలకు ప్రాధాన్యత తెలిపారు. అనంతరం ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూల మాలలు వేసి క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించిన వారికి పారితోషికం అందించి కబడ్డీ కోర్టు రిబ్బన్ కట్ చేసి కబడ్డీ క్రీడలను ప్రారంభించి క్రీడాకారులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.శాంత, మార్కెట్ యార్డు మజీర్‌అహ్మద్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, డిప్యూటీ ఈఓ వెంకటసుబ్బారెడ్డి, ఎంఈఓ శివరాములు, పాల్గొన్న కౌన్సి లర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పగల్పత్తు శాత్తుమొరై..

**ఆళ్లగడ్డ, డిసెంబరు 26, ప్రభాతవార్తః** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో అధ్యాయనోత ్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం పగల్పత్తు శాత్తుమొరై నిర్వహించారు. శ్రీ ప్రహ్లాదవరద స్వామివారిని నాచ్చియార్ తిరుక్కోలంలో అలంకరించి, రంగు మంటపంలో అళ్వార్ల మధ్య కొలువుదీర్చారు. అనంతరం శ్రీ అహోబిల మఠం 46వ పీఠాధిపతి సంప్రదాయం ప్రకారం పల్లకిలో ఆలయానికి వేంచేసి సేవాకాలం నిర్వహించారు. స్వామివారిని ఆలయ సన్నిధి వీధిలో ఊరేగించిన అనంతరం శాత్తుమొరై, గోష్టి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని హారతి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు.





## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

**కర్నూలు రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త**
మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్స వం మంగళవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పాల్గొని ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి రధాన్ని ముందుకు లాగి రథోత్స వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రథోత్స వం సందర్బంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ తాలుక సిఐ శ్రీరామ్, ఎస్ఐ రామయ్యలు సిబ్బందితో ఎటువంటి తోపులాట, ఘర్షణలు లేకుండ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్య వేక్షణ అధికారి సీతారామిరెడ్డి స్వామి వారి బ్రహ్మోత్స వములకు ఎటువంటి ఆటంకం కలగకుండ పర్యవేక్షించారు. రథోత్స వాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆర్ ఏసేపు, టి సురేష్, వైసిపి మండల ఇంచార్జ పసుపల భాష, వినయ్ కుమార్‌రెడ్డి, మల్లె శివుడు, కౌశిక్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# వైకాపా అరాచక పాలనకు ముగింపు పలకండి - బీసీ ఇందిరారెడ్డి

**- బీసీని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అర్హులైన పేదలకు ఉచితంగా రెండు సెంట్ల స్థలం పంపిణీ**
**- తెలుగుపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్26, ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పట్టణంలోని స్థానిక తెలుగుపేట ఏరియాలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజావేదిక కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి తెలుగుపేట కాలనీకి చేరుకోగానే స్థానిక తెదేపా నాయకులు జక్కు కిట్టన్న, జక్కు జబ్బర్, జక్కు సురేష్ బాబు, జక్కు వెంకటసుబ్బయ్య, జక్కు రామాంజనేయులు, మామిళ్ల వెంకటరాముడు, మామిళ్ల శ్రీనివాసులు, చిన్న పుల్లయ్య, హరిలతోపాటు మహిళలు ఆమెకు గజమాలలతో పూలవర్షం కురిపిస్తూ బాణసంచా పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి కాలనీ సమీపంలో గల గంగమ్మ తల్లి దేవస్థానం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదనంతరం బీసీ ఇందిరారెడ్డి కాలనీలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఇటీవలే తేదేపా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు. అదే విధంగా ఈ ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22 లక్షల లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగకపోగా వెనక్కుపోయిందన్నారు. ఈ వైకాపా ప్రభుత్వ లక్ష్యం కక్షసాధింపు చర్యలు మాత్రమేనని ఆమె మండిపడ్డారు. అదే విధంగా గత తేదేపా హయాంలో బీసీ జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మాత్రమే బనగానపల్లె నియోజక వర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆమె విమర్శించారు. అదే విధంగా తేదేపా అధికారం చేపట్టిన వెంటనే బీసీ జనార్దన్‌రెడ్డి ఇల్లులేని ప్రతి పేదవాడికి రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. కావునా రాబోయే 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**ఇల్లూరు కొత్తపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార ్యక్రమం :** బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్య క్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే స్థానిక తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు గజమాలలతో సత్కరిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని పక్కనపెట్టి అక్రమ కేసులు, కక్షసాధింపు చర్యలను చేపట్టడమే పనిగా పెట్టుకుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ ్యమంత్రి అయితే రా ష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని అలాగే రైతులను, పేద ప్రజలను అన్ని విధాలుగా తేదేపా ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధ న రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనా న్నరు.

# యువ క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా పోటీలు ఓవరం



**పెద్దకడబూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు యువ క్రీడాకారులకు ఓవరం లాంటివని ఈపోటీల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల అవరణలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను పారంభించారు క్రీడాకారులనుపరిచయం చేసుకొని కొంతసేపు క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడాపోటీలను కూడా ప్రోత్సహించిన ఏకైక సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని దేశంలోని ఏ రాష్ట్రంలో లేని అతిపెద్ద క్రీడా టోర్నమెంట్ మన రాష్ట్రంలో జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయినుండి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలను ప్రభుత్వమే నిర్వహించి కిట్లతో పాటు ప్రోత్సాహక నగదు బహుమతులు ఇస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి క్రీడాకారుడు వినియోగించుకొని క్రీడల్లో తమ టాలెంట్‌ను నిరూపించుకొని రాష్ట్రస్థాయి పోటీల వరకు వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్, తహశీల్దార్ వీరేంద్రగౌడ్, ఎంఈఓ రామ్మూర్తి, హెచ్ఎం ఉమామహేశ్వరి, ఆర్ఐ మహేష్, వైసిపి నాయకులు ముక్కరన్న. అర్లప్ప, సచివాలయ సిబ్బంది అధిక సంఖ ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆడుదాం -ఆంధ్రా క్రీడలు ప్రారంభం



**నందికొట్కూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం -ఆంధ్రా క్రీడా పోటీలను మండల పరిధిలోని బిజినవేములలో యం.పి.పి. మురళీకృష్ణా రెడ్డి, గ్రామ సర్పంచ్ జి.రవియాదవ్ ప్రారంభించారు. మంగళవారం జరిగిన ఈ పోటీలలో ముందుగా క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీ చేసి క్రీడా కారులకు క్రీడా సామాగ్రిని అందజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వవై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడా సంభరాలు నిర్వవహిస్తున్నారని కావున అర్హత కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శోభారాణి, తహాసిల్దార్ రాజశేఖర్‌బాబు, సింగిల్ విండో చైర్మన్ మద్దూరు సతీష్‌రెడ్డి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే మాకొద్దు..రైతులు ఆందోళన..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అధికారులను అడిగితే మీరే మాట్లాడుకుని పరిష్కరించుకోండి అని అధికారులు చెబుతున్నారన్నారు. ఇందుకు మా గ్రామంలో రీసర్వే వద్దు పాత హద్దులే మాకి కావాలన్నారు. బస్టాండ్‌లో రాస్తారోకో చేస్తూ తహశీల్దార్ వచ్చే వరకు రాస్తారోకో చేయడంతో వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ స్థంభించిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్, తహశీల్దార్ కుమారస్వామిలు వచ్చి జిల్లా అధికారులతో మాట్లాడి రీసర్వే మళ్లీ చేయిస్తామని చెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించుకున్నారు. తర్వాత ఎస్ఐ ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, కృష్ణమూర్తి, రవి, రైతులు మహానంది, రామాంజనేయులు, శేఖర్, సుధాకర్, మల్లికార్జున, అయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ క్రీడాపోటీలను నిర్వహించడం హర్షనీయం

**- జెడ్పీటిసి దివ్య**



**పగిడ్యాల, డిశంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ క్రీడాపోటీలను నిర్వహించడం హర్షనీయమనీ జెడ్పీటసి పుల్యాల దివ్య, ఎంపిపిమల్లేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీపాఠశాలలో సర్పంచ్ పెరుమాల శేషన్న అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ క్రీడాపోటీలకుసంబంధించిన కిట్లను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మల్లేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇంతటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను వెలికితీకి వారికి ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ క్రీడాపోటీలను నిర్వహించడం దేశచరిత్రలో ప్రథమమనీ ఈఘనత రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దక్కుతుందనీ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. ఎంఈఓ సుభాన్ మాట్లాడుతూ ఆడమగ అనేతేడాఆలేకుండా సమానంగా క్రీడాపోటీలు నిర్వహించడం మంచి పరిణామమనీ, క్రీడాపోటీలలో ప్రతిభకనబరిచినవారికి నగదు పారితోషికంతోపాటు ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు ఉద్యోగనియామకాలలో రిజర్వేషన్ సౌకర్యం వుంటుందనీ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలనీ ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. ఎంపిడిఓ బివి.రమణ మాట్లాడుతూఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ క్రీడాపోటీలు నెహ్రూనగర్ జెడ్పీ, ముచ్చుమర్రి జెడ్పీ, ప్రాతకోట జెడ్పీ, పగిడ్యాల జెడ్పీపాఠశాలల క్రీడామైధానంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 149జట్లు పేర్లను నమోదు చేసుకొన్నారనీ, 15రోజుల పాటు సచివాలయ పరిధిలో 13రోజులు మండల స్థాయిపరిధిలో పోటీలు నిర్వహించి ప్రతిభను కనబరిచిన క్రీడాజట్లు నియోజకవర్గం, జిల్లా ,రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొడం జరుగుతుందనీ ఎంపిడిఓ బివి.రమణ అన్నారు. అనంతరం క్రికెట్ పోటీలను జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మల్లేశ్వరి, సర్పంచ్ శేషన్న, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ పి.సుభాన్ ,రా ష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, హెచ్ఎం మధుసూధనరావు, పిడి కష్ణ, పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, వెంకటేష్, వాలంటీర్లు, రెవెన్యూసిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ జయంతి

**మద్దికెర, డిసెంబరు 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో సాయినగర్ నందు వెలసిన సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గాంధీ, గాజుల మల్లికార్జున, టైలర్ హరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను అదరిస్తే అరుపథకాలు అమలు చేస్తాం

**కోవెలకుంట్ల, డిశంబరు 26, ప్రభాతలవార్త :** అంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టిని అదరిస్తే అరు పథకాలు అమలు చేసి తీరుతామని బనగానపపల్లె కాంగ్రెస్ పార్టి కన్వినరు బాలుయాదవ్ అన్నారు. జిల్లా అద్యక్షులు నరసింహయాదవ్ అదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్లలో ఇంటింటికి కాంగ్రెస్ అనే కార్యక్రమము చేపట్టారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ 21024లో దేశంలోను రాష్టంలోనే కాంగ్రెస్‌ను అదరిస్తే సోనియా గాందీఏర్పాటు చేసిన అరు పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ, మరియు పంటలకు మద్దత్తు దర ప్రకటిస్తా మన్నారు. అలాగే ఎపికి ప్రత్యేక హోదా అమలు చేస్తా మన్నారు. రాయలసీమ ఉత్తరాంధ్రాకు బుందేల్ఖండ్ తరహా ప్యాకెజీ ఇచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం ఉదో ్యగులకు సిపియస్ రద్దు పాత పెన్షన్ విదానము అమలు చేస్తామన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వం ఉద్యోగాలుభర్తీ చేస్తామన్నారు. న్యాయ పథకము కింద పేదలకు సంవత్సరానికి 72000నేరుగా వారికి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఈకార్యక్రమమలో ఓబులేసు, మహేష్, పాపన్నయాదవ్, చల్లా మోహన్, బాస్కరు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా క్రీడలు ప్రారంభం



**చాగలమర్రి, డిసెంబర్26, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు ఆడుదాం ఆంధ్రా క్రీడా వేడుకలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ, ఉపసర్పంచ్ షేక్ మహమ్మద్ సోహేల్‌లు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడలను క్రీడాకారులు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనపరాని అత్యంత ప్రతిభ కనబరిచే క్రీడాకారులు ఎందరో ఉన్నారని వారిని గుర్తించేందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు యువకులకు క్రీడా పోటీల్లో పాల్గొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. క్రీడల వల్ల ధారుఢ్యం పెరిగి ఎల్లవేళలా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా, తహసీల్దార్ సుభద్రమ్మ, ప్రధానోపాధ్యాయుడు కోటయ్య, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, ఎంపిటిసి ఫయాజ్, గ్రామ పంచాయతీ ఈవో నాగమణి, పీడీ దాదాపీర్, పీఈటీ భారతి, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. చిన్నవంగలిలో సర్పంచ్ మౌలీబాషా, ఎంపిటిసి లక్ష్మిరెడ్డి, పెద్దవంగలిలో సర్పంచ్ బంగారు షరీఫ్, బ్రాహ్మణపల్లెలో మేట్ల మహేశ్వరి, పలువురు ప్రారంభించారు.

# గోనెగండ్లలో ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం



**గోనెగండ్ల డిశంబరు 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను కర్నూలు జిల్లా డీఎవో, గోనెగండ్ల స్పేషల్ ఆధికారిణి ఎల్.వరలక్ష్మి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు అన్నారు. ఈ క్రీడాలు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, డబుల్స్‌ల పోటీలు ఉంటాయిని తెలిపారు. ఈ టోర్నమెంట్ 26 డిశంబరు, 2023 నుండి 10 ఫిబ్రవరి, 2024 వరకు దాదాపు 47 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారిణి హేమలత, ఎంఈవోలు రామాంజినేయులు, నీలకఠ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇ శ్రీనివాస రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు టి.బందెనవాజ్, గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా క్రీడలు



**ఆస్పరి, డిసెంబరు 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఆడుదాం ఆంధ్రా పోటీలను సర్పంచ్ మూలింటి రాధమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కబడ్డీ పోటీలను జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, తహశీల్దార్ కుమారస్వామి, ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్‌లు కబడ్డీ కూతకు వెళ్లారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, ఎంపిడిఓ రాణెమ్మలు మాట్లాడుతూ ఈ పోటీల్లో 15ఏళ్లపైబడిన వారు పాల్గొనడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై యంత్రాంగం నిమగ్నమై ఉంటుందని వాటికి స్వల్ప విరామం ఇస్తూ మంచి అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకుని క్రీడాస్ఫూర్తితో ప్రతిఒక్కరిని భాగస్వామ్యం చేసుకుంటూ ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో మండల క్రీడాకారులు అందరు చక్కగా పాల్గొని ఆడాలన్నారు. ఆస్పరికి పెద్దఎత్తున పథకాలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఈఓ అశోక్‌కుమార్, ఎంపిటిసి తిమ్మప్ప, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, విద్యాకమిటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, విఆర్ఓ హరినాయక్, పంచాయతీ కార్యదర్శి జంప్లా నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్, వైసిపి నాయకులు నాగన్న, రంగన్న, విజయ్, అంజి, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.

# వైద్యఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలు

**కర్నూలు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్తః** ప్రాంతీయ సంచాలకులు వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం కడప జోన్-4 పరిధిలో 32 కమ్యూనిటీ హెల్త్ అఫీసర్/మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఉద్యోగాలు కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరడమైంది. ఈఉద్యోగాలకు సంబంధించిన ధరఖాస్తుల నమూన, నెలసరి వేతనాలు ఇతర వివరాలకు హెచ్‌టిటిపిః//హెచ్‌ఎంఎఫ్‌డబ్ల్యు.ఎపీ.జిఓవి.ఇన్/ వెబ్‌సైట్ నందు ఉంచడమైంది. అభ్యర్థులు ధరఖాస్తులు వెబ్‌సైట్ నుండి భర్తీచేసిన ధరఖాస్తుతో పాటు నిర్ధేశించిన ధరఖాస్తు రుసుంతో పోస్టుక సంబంధించిన సర్టిఫికెట్లను జతపరచి 12-01-2024 తేది సాయంత్రం 5 గంటలలోపు ధరఖాస్తులు ప్రాంతీయ సంచాలకులు వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం కడప నందు అందజేయాల్సిందిగా కోరారు. నిర్ధేశించిన గడువు తరువాత వచ్చిన ధరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవు.

# చెన్నకేశవస్వామిని దర్శించుకున్న కాటసాని ఓబుల్‌రెడ్డి



**అవుకు, డిసెంబరు 26, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని శ్రీచెన్నకేశవసా ్వమిని వైయస్ఆర్‌సీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్‌రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం ముగిసిన సందర్భంగా ఆలయంలో ప్రత్యే ్యక పూజలు నిర్వహించారు. పూరాతమైన ఆలయానికి జగనన్న ప్రభుత ్వంలో ప్రత్యే ్యక చొరవతీసుకోవడం జరుగుతుందని ఈసందర్భంగా ఆయన తెలిపారు. అభివృద్ధికి ఎప్పుడు కాటసాని కుటుంబం ముందు ఉంటుందని కాటసాని ఓబుల్‌రెడ్డి హామి ఇచ్చారు. గుడికి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే పరిస్కరిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అవుకు బలిజ సంఘం ప్రసిడెంట్ రామన ్న, వైస్ ప్రసిడెంట్ నీరుకట్టు కిట్టన్న, జయింట్ సెక్రెటరీ వేటూరి రమణ, ట్రెజరీ జక్కా మధు, గుర్రాల రామాంజనేయులు, శెనగల వెంకటేశ్వర్లు, కొవ్వూరి ఖలాదర్, బలిజసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

**అవుకు, డిసెంబరు 26, ప్రభాతవార్తః** వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నేటికి దాదాపు నాలుగున్నర సంవత ్సరాలకు పైగా పూర్తిచేసుకున్నా నిరుదో ్యగులకు తగిన న్యాయం వైసీపీ ప్రభుత ్వం చేయలేదని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి ఎస్ వెంకటరాముడు నాయక్ అవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో రాష్టంలో 2.30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఖాళీలను భర్తీచేస్తామని చెప్పి నేటికి కూడ ఎలాంటి ప్రభుత్వనోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అరోపించారు. ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మాట ఇచ్చి గడిచిన నాలుగు సంవత ్సరాల్లో ఒక్కసారి కూడ జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం పట్ల ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం మెగా డిఎస్సీ వదులతామని చెప్పి ఇప్పుడు మాట తప్పడం మడమతిప్పడం జరిగిందని ఆయన అరోపించారు. కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చి ప్రిలిమ్స్ మాత్రమే పూర్తిచేసి శారీరదేహాధారుధ్య పరీక్షలు నిర్వహించక వాటిని కూడ వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వాపోయారు. కానిస్టేబుల్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని లేనిపక్షంలో పక్కారాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఏవిధంగా అయితే నిరుద్యోగులకు న్యాయం చేయకుండా తగిన మూల్యం చెల్లించుకుందో భవిష్యత్తులో అంధ్రప్రదేశ్‌లో కూడ నిరుద్యోగులు అధికార పార్టీకి తగిన బుద్దిచెప్పడానికి సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు.

# ఘనంగా సిపిఐ 99వ వార్షికోత్సవం



**వెల్దుర్తి, డిసెంబర్26, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 99వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి టి.క్రిష్ణ ,ఏఐటియుసి ,ఆటోవర్కర్స్ యూనియన్ ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు వారి కార్యాలయాల్లో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ. ఆశావర్కర్స్, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా మండల నాయకులుహరిప్రసాద్, యేసయ్య, మాధవస్వామి, నాగమద్దయ్య, రాజు, గిరిబాబు, చిన్నమాదులు, బాలరాజు, వెంకటేశ్వర్లు, ఎల్లప్ప, చిలిపిక్రిష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలి

**ఆదోనిలీగల్, డిసెంబర్26, ప్రభాతవార్త;** రాబోయే 2024 ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు ఒక ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలను బీసీలకు కేటాయించాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరినాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆదోని డివిజన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదోనిలోని స్థానిక కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో ప్రతి కులానికి రాజకీయ లబ్ధి చేకూరే విధంగా బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్లను విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అభివృద్ధి కోసం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, రాష్టంలో 175 నియోజకవర్గాల పరిధిలో బీసీ కులాల్లో ఉన్న ం ్రతి ఒక్క కులానికి రాజకీయ లబ్ధి చేకూర్చేవిధంగా చూడాలన్నారు. కర్నూలు జిల్లాలో జనాభా ప్రాతిపదికన 50 శాతం రిజర్వేషన్లను ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో ఒక ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ కులాల్లో జనాభా ప్రాతిపదికన స్థానాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆదోని డివిజన్ గౌరవ సలహాదారులు ధణాపురం శేషన్న, తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్షావలి, ఆదోని పట్టణాధ్యక్షులు డాక్టర్ వీరేష్, ఆలూరు తాలూకా అధ్యక్షులు బి.తిక్కయ్య, ఆదోని గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, పట్టణ సలహాదారులు వీరభద్ర, బి.రాముడు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిఐటీయు జిల్లా నాయకులు నారాయణస్వామి**



**ఆలూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ మహిళలు గత 15రోజులుగా రోడ్లపై మానసిక క్షోభకు గురై నిరసన చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని సిఐటియు జిల్లా నాయకులు నారాయణస్వామి, విద్యార్థిసంఘం నాయకులు మైనా, గోవర్ధన్‌లు అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జయశ్రీ, బాలరంగమ్మల ఆద్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరాంను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా సిఎం జగన్ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. గత 15రోజులుగా రోడ్లపై అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, ఆయాలు రోడ్లపై నిరసనలు, దీక్షలు చేస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు మంత్రి జయరాం మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు నారాయణస్వామి, ఆలూరు ఎంపిపి రంగమ్మ, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, ప్రభావతి, లక్ష్మి, సుజాత, వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రామీణ యువతకు ప్రోత్సాహం - అంబటి'

**చింతలాయపల్లె(కొలిమిగుండ్ల), డిసెంబరు 26, ప్రభాతవార్త**

గ్రామీణ యువ క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా పోటీలు ఎంతో ప్రోత్సమకరంగా వుంటాయని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను సూపరిండెంట్ ప్రసాదరెడ్డి మాజీ ఎంపిపి జయరామక్రిష్ణ యాదవ్‌తో కలిసి అంబటి గుర్విరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి జగనన్న ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. మరోవైపు మండలంలోని అబ్దులాపురంలో ఏఇ బి.జ్యోతి, వైసీపీ నాయకులు శివారెడ్డి, కొండయ్యగౌడు, ఎంపిటిసి రామక్రిష్ణారెడ్డి, నందిపాడులో సర్పంచ్ గుర్విరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, తుమ్మలపెంటలో లక్ష్మిరెడ్డి, అయా గ్రామాల్లో అదికారులు, వైసీపీ నాయకులు ఈ పోటీలను ప్రారంభించారు.

# గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**హొళగుంద, డిసెంబరు 26, ప్రభాతవార్త :** క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు, యువనేత గుమ్మనూరు ఈశ్వర్, ఎంపిపి నూర్జహాన్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిపి నూర్జహాన్ అధ్యక్షతన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టారు. పావురాన్ని ఎగురవేసి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల నుండే మంచి ఆణిముత్యాలాంటి క్రీడాకారులు పుడతారన్నారు. అందుకోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుహాసిని, తహశీల్దార్ హుసేన్, ఆర్ఐ దినోజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, జేసిఎస్ మండల కన్వీనర్ మల్లికార్జున, మండల కన్వీనర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు పంపాపతి, వైసిపి సీనియర్ నాయకులు హనుమప్ప, శేషప్ప, మౌనేష్, మండల ప్రత్యేక అధికారి వైసిపి నాయకులు కుమారస్వామి, మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ మల్లికార్జున, ఎస్‌కె గిరి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# "ఎస్టీయు వజ్రోత్సవ వేడుకలకు ఆహ్వానం ..'

**కొలిమిగుండ్ల, డిసెంబరు 26, ప్రభాతవార్త :** జనవరి-13, 14 తేదీల్లో కర్నూల్ నగరంలో ఎస్టీయు భవనంలో జరిగే ఎస్టీయు శాఖ వజ్రోత్సవ వేడుకలకు హాజరు కావాల్సిందిగా ఉమ్మడి జిల్లా పరిషత చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి ఈసంఘం నాయకులు మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎస్టీయు సీనియర్ నాయకులు శ్రీనివాసులు, జిల్లా ప్రదాన కార్యదర్శి అజాంబేగ్, రామ్లానాయక్, అద్యక్షులు అర్.రమణయ్య తదితరులు కలిసి జడ్పీచైర్మేన్‌కు ఆహ్వానం అందించి తప్పనిసరిగా మాజరు కావాలని విజ్ఞప్తి చేవారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు రమణయ్య, రామ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఐక్యత.. మండల కేంద్రంలో వర్గాలు..!:

**మద్దికెర, డిసెంబరు 26, ప్రభాతవార్త :** మద్దికెర మండలం అంటేనే తెలుగుదేశం పార్టీకి అడ్డా(అడ్రస్)గా ఉన్నది. ఇలాంటి మండలంలో పల్లెల్లో ఐక్యత చాటినా..మండల కేంద్రంలో మాత్రం ఐక్యత చాటడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. కొన్ని సంవత్సరాల నుండి సయాన తెదేపా కార్యకర్తలుగా ఉన్నటువంటి మేమే అసహనం వ్యక్తం చేస్తున్నామన్నారు. వివరాల్లోకి వెళితే నియోజకవర్గ ఇంచార్జ కెఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలను మంగళవారం పల్లెలు, మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అయితే మండల కేంద్రంలో కొందరు తెదేపా నాయకులు ఉదయం వేడుకలను నిర్వహించగా మరికొందరు కలిసి సాయంకాలం నిర్వహించడం జరిగింది. అందరు కలిసి పార్టీని మరింతగా బలపరుస్తున్నారు అన్న సమయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడంతో అయోమయంలో పడ్డామని తెదేపా కార్యకర్తలు తెలిపారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం కెఈ శ్యాంబాబు ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమైనప్పటికీ ఒకే గ్రామంలో ఉండి వేరేవేరే సమయాలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం దేనికి సంకేతమని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇప్పటినుండైనా పార్టీలో పెద్దలు జోక్యం చేసుకుని మండల కేంద్రంలో అందరు కలిసి ఒకేవేదికపై కార్యక్రమాలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కార్యకర్తలు కోరారు.

# నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న జగన్ ప్రభుత్వం

**నంద్యాల టెక్ ్క, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఎలాంటి ఉద్యోగ ప్రకటనలు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు ఆరోపించారు. నంద్యాల పట్టణం పద్మావతినగర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎంఎండీ.రఫీ, పీవైఎల్ పట్టణ కన్వీనరు ఆనంద్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2.50లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయకుండా ఆటాడుకుందాం రా అంటూ యువతను మోసం చేస్తుందన్నారు. గ్రూపు-1, 2 ఉద్యోగాలకు వయోపరిమితి 44ఏళ్లకు పెంచాలని కోరారు. నాలుగున్నర సంవత్సరాలుగా ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో హడావుడిగా నోటిఫికేషన్లు ఇచ్చి సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెగా డీఎస్సీని విడుదల చేసి యూనివర్శిటీ నియామకాల్లో రోస్టర్ విధానం సక్రమంగా పాటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బాలాజీ, సాజిద్, కళ్యాణ్, రవితేజ, కిరణ్, హరి, నాయక్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్లేట్లు మోగిస్తూ అంగన్‌వాడీల వినూత్న నిరసన

**చాగలమర్రి, డిసెంబర్26, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐటీయుసీ నాయకురాళ్లు చంద్రకళ, ఇందుమతి, అసనమ్మ, వహీదా, సీఐటీయు నాయకురాళ్లు పద్మావతి, నాగమణి, సంజమ్మ, వై.పద్మావతి, టీఎన్‌టీయుసీ ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ప్లేట్లు మోగిస్తూ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజుల నుంచి నిరవధికంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాట తప్పం మడమ తిప్పం అనే మాటకు అర్థం ఇదేనా అని వారు ప్రశ్నించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ సుభద్రమ్మకు తమ సమస్యల పై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెవైఎం ఆధ్వర్యంలో వీర్ బాలదివాస్ కార్యక్రమం



**ఆదోని రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో జోరావర్‌సింగ్ మరియు ఫతేసింగ్ బాలుర యొక్క త్యాగానికి ప్రతీకగా కేంద్రప్రభుత్వం డిసెంబరు 26న వీర్ బాల దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జాతీయ దినోత్సవంగా ప్రకటించిందని సంస్కృత భారతి విభాగ సంయోజక్ అంకి శ్రీనివాసులు, బిజెవైఎం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ ఆచారి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయకృష్ణలు తెలిపారు. మంగళవారం బిజెవైఎం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ సూచన మేరకు బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్ కుమార్ అధ్యక్షతన స్థానిక విశ్వనారాయణ కాలేజీలో వీర్ బాల దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం చిన్న వయసులోనే తమ ప్రాణాలను బలిదానం చేసిన సిక్కుల పదవ గురువు గురుగోవింద్ సింగ్ కుమారులు 7సం॥ల జోరవార్ సింగ్ మరియు ఐదేళ్ల ఫతే సింగ్ అని తెలిపారు. వీదేశీ మొఘల్ సామ్రాజ్యాది నేతలను మత మార్పిడి విషయమై ఎదిరించి హిందువులుగా, భారతీయులుగా సజీవ సమాధి అయిన ఈ ఇరువురి పిల్లల చరిత్ర బయటి ప్రపంచానికి ఇప్పటికీ తెలియదని భాదను వ్యక్తం చేశారు. చరిత్రను వక్రీకరించిన కాంగ్రెస్‌కు చెంపపెట్టు లాంటి నిర్ణయం నేటి బిజెపి ప్రభుత్వం తీసుకుందని తెలియజేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నుండి డిసెంబరు 26వ తేదీన వీర బాల దివాస్‌గా ప్రకటించిందని ఈ చరిత్రను 10మందికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమానికి ముందు ఇరువురు బాలుర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వనారాయణ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మణికంఠ, నాయకులు రాహుల్ చవావ్ తదితరులు పాల్గొన్నారు.

# నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

: గ్రామీణ ప్రాంతాలలో కీలకమైన రాజకీయాలు

: మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో ముందుకు

: అనవసరమైన ఆరోపణలు చేస్తే రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తాం



**ఆత్మకూరు డిసెంబర్26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో ఆత్మకూరు మండల అధ్యక్షుడుగా తెలుగుదేశం పార్టీలో రాజకీయాలు కొనసాగిస్తుంటే వైసిపి నేతలు ఈ విషయాని జీర్ణించుకోలేక నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అధికార పార్టీ నేతలకు ఘాట్‌గా సవాల్ విసిరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో భారీ వలసలు, చేరికలు చేరుతున్న విషయాని వైసిపి పార్టీ నియోజకవర్గ ప్రజాప్రతినిధి జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలతో రాజకీయం కొనసాగిస్తున్నారని తెలిపారు. పార్టీలోనే అసంతృప్తి, అసమతితో ఉండే నాయకులను గుర్తించుకోలేక అనవసరమైన వాఖ్యాలు నాపై చేస్తే ఉరుకునే ప్రసక్తే లేదని గురు్త చేశారు. వెన్నంటిగా నడుస్తూ వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్న వారిని పక్కన పెట్టుకోని అధికార అహంకారంతో కళ్లు మూసుకోని రాజకీయాలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని విమర్శించారు. రాబోయో ఎన్నికలో వైసిపి పార్టీని చిత్తుగా ఓటమి పాలు చేస్తారనే భయాందోళనతో రాజకీయంలో ఆయన ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని గుర్తు చేశారు. ఎపు ్పడో జరిగిన విషయాలలో అనవసరమైన మాటలు మాట్లాడుకోని ఈ సమయాని వృదా చేసుకోవద్దని వివరించారు. నీ పార్టీ వాలే కీలకంగా ఉన్న వ్యక్తులను ఎందుకు తప్పించావని ప్రశ్నించారు. మరి పార్టీ కార య్రక్రమాలకు మైనార్టీ ముఖ్య నాయకుడిని ఎందుకు దూరంగా ఉంచావని వివరించారు.

# అంగన్వాడీలకు బిజెపి నాయకులు మద్దతు



**నందికొట్కూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** గత 15 రోజులుగా తమ డిమాండ్లను పరిష్కారించాలని కోరుతు సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలా దామోదర్‌రెడ్డి మద్దతు తెలిపారు. మంగళవారం స్థానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద సమ్మె అంగన్వాడీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు అంగన్వాడీలకు నిభారం ఎక్కువ చాలిచాలని వేతనం ఇవ్వడం వలన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆనాడు ఓట్ల కోసం హామీ ఇచ్చిన జగన్‌మోహాన్‌రెడ్డి అధికారం చేపట్టగానే హామీలను మరచిపోవడం దారుణమని హామీ మేరకు కనీస వేతనం రూ, 26వేలు, గ్రాట్యూటి అమలు, మిగిలిన హామీలను వెంటనే అమలు చేయాలని అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు బిజెపి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడిల దీక్షకు టిడిపి నాయకుల మద్దతు



**మంత్రాలయం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని అంగన్‌వాడిల నిరసన దీక్షలకు నియోజకవర్గ టిడిపి బిసి నాయకులు మంగళవారం మద్దతు పలికారు. కోసిగి ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, మాధవరం రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి, సురేష్ నాయులు తదితరులు ఈ దీక్షకు మద్దతు పలుకుతూ అంగన్‌వాడిలతో పాటు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ మాట తప్పను మడమతిప్పను అని చెప్పిన ముఖ్యమంత్రి నేడు అంగన్‌వాడిలకు ఇచ్చిన మాటతప్పినట్లు తెలియజేశారు. జగన్‌ను ప్రజలు ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మూడు నెలల్లో టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అంగన్‌వాడిల సమస్యను పరిష్కరిస్తామన్నారు. అంగన్‌వాడిలకు న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేవరకు తమ మద్దతుఅంగన్‌వాడిలకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్‌నాయుడు, సిద్దప్ప, లక్ష్మయ్య, కౌరుట్లయ్య, రామయ్య, భీమిరెడ్డి, నాగరాజు, రోహిత్, నాగిరెడ్డి, రిషి, మౌనేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని 10వ వార్డు



**హొళగుంద, డిసెంబరు 26, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలోని 10వ వార్డు అభివృద్ధికి నోచుకోవడం లేదని పెద్దహ్యాట శ్రీరంగ, దిడ్డి తిక్కస్వామి, మల్లికార్జున, నాగరాజు, సతీష్, రారాయి సిద్దులు వాపోయారు. మంగళవారం వారు మాట్లాడుతూ 10వ వార్డులో విద్యుత్ స్థంబాలకు వైరు, వీధిలైట్లు, సిసిరోడ్లు, డ్రైనేజీలకు మండల అధికారులు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. ప్రతినెల కరెంటు బిల్లు, ఇంటి పన్ను, కుళాయి పన్నులు మాత్రం వసూలు చేస్తున్నప్పటికీ తమకు సదుపాయాలు కల్పించడంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎద్దేవ చేశారు. గతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇక్కడ గుడిసెలు కూడా దగ్ధమైన సంఘటనలు జరిగాయన్నారు. అధికారులు తమకు ఏమాత్రం సంబంధం లేకుండ వ్యవహారించడం సిగ్గుచేటన్నారు. మరికొన్ని చోట్ల స్థంబాలు లేక కర్రలు పాతుకని తమ ఇంటికి విద్యుత్ వైర్లు లాక్కున్నారని మరికొన్ని చోట్ల గుడిసెలు పైన విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నా మండల అధికారులు ఉన్నారా..లేరా..అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రాత్రి సమయంలో ఏ ఆపద ముంచుకొస్తుందోనని అక్కడ నివసిస్తున్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కానీయడల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు



**నందికొట్కూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీసాయిబాబ ఆలయంలో దత్త జయంతి వేడుకలు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ అర్చకులు శేషు భక్తులచే హోమాలు, అర్చనలు ప్రత్యేక పూజలు చేయించారు. సాయంత్రం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతపల్లిలో దేవర...



**మిడుతూరు, డిసెంబర్26, ప్రభాతవార్త;** మండలంలోని చింతలపల్లి గ్రామంలో పెద్దమ్మ దేవర కోసం 62 సంవత్సరాల తర్వాత దున్నపోతును గ్రామం పైకి గ్రామస్తులు వదిలారు. గ్రామంలో పాడి పంటలు సుభిక్షంగా పండడంలో ఇబ్బంది కలిగినప్పుడు పంటలు పుష్కలంగా పండడానికి సాంప్రదాయం ప్రకారం గ్రామంలో పెద్దమ్మ దేవర నిర్వహించడానికి గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేటితో మొదలైన దేవర కార్యక్రమం దున్నపోతు గ్రామ పొలిమేరలో పంటలు తింటూ తిరగాడుతూ సంవత్సరంలోపల గ్రామమంతా కలిసికట్టుగా దేవర కార్యక్రమం పూర్తి చేస్తారు. ఈ సందర్భంగా దున్నపోతును మంగళవారం గ్రామంపైకి వదిలారు. అంతేగాకుండా గ్రామంలో పెద్దమ్మ కోసం ప్రత్యేక అరుగు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది.

# మాజీ ఎంఎల్ఏ బుడ్డా చర్చి ప్రతిష్టకు రూ.51,116 ఆర్థిక సహాయం

: కురుకుంద గ్రామంలో చర్చి మహోత్సవ వేడుకలు

: నగదును సంఘ పెద్దలకు అందిస్తున్న మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి



**ఆత్మకూరు డిసెంబర్26, ప్రభాతవార్త:** మండల పరిదిలోని కురుకుంద గ్రామంలో నేడు ఏబిఎం పాలెంలో జరగబోయో చర్ చ్ ప్రతిష్ట వేడుకులకు తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి రూ. 51,116ల ఆర్థిక సహాయంను అందించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి కురుకుంద గ్రామంలో ఎబిఎం పాలెం సంఘ పెద్దలకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసే విదంగా మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అండగా నిలిచారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడే నాయకుడు మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అని కోనియడారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమస్యలపై అలుపెరగని నాయకత్వంతో ప్రజా అభిమానంను రోజు రోజుకు దగ్గర అవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి లింగస్వామి, మలికార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ నూర్ మహ్మద్(మాబు), మండల ప్రధాన కార్యదర్శి పకృదున్, ఆంజనేయులు, నాగేశ్వరరావు, రమణయ్య, సంఘ పెద్దలు, తదితరులు పాల్గోన్నారు.

# క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న వైసిపి ప్రభుత్వం



**దేవనకొండ, డిసెంబరు 26, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తూ క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తుందని జడ్పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు అన్నారు. మంగళవారం స్థానిక దేవనకొండ గెస్ట్‌హౌస్‌లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి క్రీడాకారుడు పాల్గొని క్రీడలలో తమ ప్రతిభను చాటాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం యువత క్రీడల వైపు మొగ్గు చూపేందుకే సిఎం జగన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47రోజుల పాటు ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కందనాతి రంగన్న, యూసుఫ్ భాష, కరివేముల వీరేష్, వెంకటాపురం రామాంజనేయులు, మద్దిలేటి, కప్పట్రాళ్ల రాము, కోఆప్షన్‌మెంబర్ జుబేర్, పల్లెదొడ్డి చంద్రన్న, ప్రకాష్, చిన్నారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజస్థాపనే ధ్యేయంగా అమరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం..

**దేవనకొండ, డిసెంబరు 26, ప్రభాతవార్త :** అమరవీరుల స్ఫూర్తితో సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావులు పిలుపునిచ్చారు. సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం దేవనకొండ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబరు 26న భారతదేశంలో కాన్పూర్ మహానగరంలో ఆవిర్భవించిందని, ఆనాడు భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా దేశానికి స్వాతంత్ర్యం కావాలని జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ముందు వరుసలో ఉండి పాల్గొన్నదనిఇ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం అనాటి జాతీయ నాయకులు ఏళ్ల తరబడి కాన్పూర్, మీరట్, కుట్ర కేసులో ఇరుక్కుని జైల్లో నిర్బంధించబ్డారని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం అనేకమంది ప్రాణాలు సైతం త్యాగం చేశారని, దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని మొదట తీర్మాణం చేసిన పార్టీ సిపిఐ అని ఉద్ఘాటించారు. నాటి నుండి నేటి వరకు పేదప్రజలు, కార్మికులు, కర్షకులు, శ్రమ జీవుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు, అశేష త్యాగాలు చేసిన ఘనచరిత్ర సిపిఐకి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు ప్రసాద్, ఎం వెంకటేశ్వర్లు, బజారి, అశ్వద్థామ, గోపాల్, కృష ్ణ, రవి, రామాంజి, అఖీల, మధు, భాస్కర్, బడేసాహెబ్, సుల్తాన్‌భాషా, వీరాంజి పాల్గొన్నారు.

# అట్ట హాసంగా ఆడుదాం-ఆంధ్రా క్రీడలు ప్రారంభం



**వెలుగోడు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పట్టణంలోని 1వ సచివాలయ పరిధిలో ఆడుదాం-ఆంధ్రా క్రీడా సంభరాలలో భాగంగా కబడ్డీ ఆటను శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఈ క్రీడల ముఖ్య ఉద్దేశ్యం గ్రామ స్థాయి నుండి యువత ఆటలలో పాల్గొంటే ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రపోత్సాహించడం, వారిని ప్రతిభను గుర్తించి మట్టిలోని మాణిక్యాలను కనుగోని జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడం, క్రీడా స్పూపర్థిని పెంపొంధించడం జరుగుతుందన్నారు. అంతకు క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# చెవిలో పూలతో అంగన్‌వాడిల నిరసన

- సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు



**పెద్దకడబూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** గత 15 రోజులుగా జీతాలు పెంచాలంటూ అంగన్‌వాడి కార్యకర్తలు నిరసన తెలుపుతున్నా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పట్టించుకోవడం లేదని చెవిలోపూలు పెట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అంగన్‌వాడిలకు సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ నరసింహులు మద్దతు తెలిపి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడిల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడిలకు రూ. 26,000 వేతనం చెల్లించి గ్రాట్యుటీ రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడిల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ పెద్దలు అంగన్‌వాడిలతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడిలు జయమ్మ, సుకన్య, ఈశ్వరమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలు మంజూరు చేయాలి.. ఏపిజేఎఫ్ డిమాండ్




**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరు ్హలైన జర్నలిస్టులందరికీ ఆక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఏపిజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మిగనూరు శాశ్వత అధ్యక్షులు కె.ఎం.డి ఫారుక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జాప్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ రజాక్‌లు డిమాండ్ చేశారు. ఏపిజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణా అంజినేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ప్రధానకార్యదర్శి సాయికుమార్ నాయుడు ఆదేశాల మేరకు ఏపిజేఎఫ్ యూనియన్ అధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగింది. జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జిల్లా అధికారుల సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని తహశీల్దార్ కె.అంజినేయులుకు వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత సమరంలో అత్యంత ప్రధాన పాత్ర పోషించినది పత్రికలే..జర్నలిజం అనేతి ఎంతో విలేవలతో కూడిన వ్యవస్థ, అలాంటి వ్యవస్థపై అధికార పార్టీ వివిధ నిబంధనలు, ఆన్‌లైన్ పేరుతో జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తుంది. రా ష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య భీమా పథకం అమలు చేయాలి. ప్రభుత్వ, కార్పొరేట్ వైద్యశాలలో హెల్త్ కార్డులపై వైద్య సహాయం అందకపోవడంతో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయ సోదరులను ఎవరైనా దూషించినా, దాడి చేసినా ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించాలన్న చట్టాన్ని అమలు చేయాలి. అలాగే కోవిడ్ సమయంలో విధి నిర్వహణలో కోవిడ్ కారణం చేత చనిపోయిన పాత్రికేయులకు, అనారోగ్యంతో మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వం రూ. 10లక్షలు మంజూరు చేయాలి. జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో ఉచితంగా విద్యను అందించాలి. ప్రతి ఒక్క జర్నలిస్టుకు హెల్త్ కారులు మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో జర్నలిస్టులకు రూ. 6లక్షలు ప్రమాద భీమా అమలు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో విఫలమైందని, వాస్తవాలు వ్రాసే జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు పెట్టడం జరుగుతుందని, జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కురువ నాగరాజు, రహిమాన్, జిలాన్, కె.ఎం.డి నూర్ మహమ్మద్, రాజు, శంకర్, అబ్దుల్లా, సైఫుల్లా, పార్థు, విజయ్, లక్ష్మన్న, జీలాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు ఆడుదాం ఆంధ్రను సద్వినియోగం చేసకోవాలి

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** క్రీడాకారులు ఆడుదాం ఆంధ్రను సద్వినియోగం చేసుకోవాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్యే ఆడుదాం ఆంధ్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల భవిష్యత్‌లో క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో వారి క్రీడా ప్రతిభను చాటడమే ఆడుదా ఆంధ్ర ముఖ్యఉద్ధేశ్యమన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ పోటీలకు సిద్ధమైన క్రీడాకారులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాముడు, తాహాశీల్దార్ వెంకటరమణ, కమీషనర్ ప్రసాద గౌడ్, గూడూరు నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వరు, వైఎస్ చైర్మన్లు అస్లాం, లక్ష్మన్న, జిల్లా ప్రచార కార్యదర్శి ఎల్. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఖలీల్ భాష, డ్రైవర్ మద్దిలేటి, నందకిశోర్, టీచర్ కిశోర్, దస్తగిరి, విజయుడు, మునగాల సర్పంచ్ రామాంజినేయులు, కెడిసిసి డైరెక్టర్లు సత్యాలు, పత్తిరంగడు, వైకాపా నాయకులు ప్రభాకర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**కోడుమూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** సిపిఐ 99వ వ్యవసా ్థపక దినోత్సవ వేడుకలు మంగళవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో ఉన్న సిపిఐ శాఖలో ఎర్ర జెండాను మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిత్యం ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ అలుపెరగకుండా ఉద్యమాలు చేసే పార్టీ ఒక్క సిపిఐ పార్టీ అని గుర్తు చేశారు. ప్రస్తుత పాలక వర్గాలు గత నాలున్నర ఏళ్ల నుంచి ప్రజా సంక్షేమ పాలనను తొంగలో తొక్కారన్నారు. కేవలం అధికార దాహంతో జనాకర్షణ పథకాలతో అభివృద్ధిని మరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే గాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాలను అదోగతి పాలు చేశారన్నారు. దీంతో గ్రామ స్థాయిలో వ్యవసాయ కూలీలకు పనులు లేక పట్టణ ప్రాంతాలకు వలసల మార్గాలు ఎంచుకుంటున్నా పాలక వర్గాలకు చీమకుట్టినట్లు కూడా లేదని అన్నారు. పాలక వర్గాలు అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిందుకే సిపిఐ పార్టీ దశల వారిగా పోరాటాలను సాగిస్తునే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ పార్టీ నాయకులు బి.క్రిష ్ణ, శేషు, రాముడు, కుళాయిల రాముడు, లక్ష్మన్న, ఆలీ, హుస్సేన్, కౌలయ్య, ఏడుకొండలు, క్రిష్ణ, నాగరాజు పాల్గొన్నారు.


# క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం



- కొలిమిగుండ్ల హైస్కూల్‌లో పోటీలను ప్రారంభించిన జెడ్పీ ఛైర్మన్

**కొలిమిగుండ్ల, డిసెంబర్26, ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉన్నత లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తుందని ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటపోటీలను సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ యువతను ప్రోత్సహించడానికి విద్యను అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి ఆధునిక హంగులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సాయికృష్ణ, సూపరింటెండెంట్ ప్రసాదరెడ్డి, ఎంఈవో అబ్దుల్ కలాం, వైసీపీ నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, నందిపాడు గురివిరెడ్డి, మబ్బు శివరామసుబ్బారెడ్డి, హెచ్ఎం బాలసుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్రీడారంగానికి వైకాపా ప్రభుత్వం పెద్దపీఠ



**కొత్తపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వవైకాపా ప్రభుత్వం క్రీడారంగానికి అంత్యంత ప్రాధాన్యత ఇస్తు పెద్దపీఠ వేస్తున్నదని మండల అధ్యక్షురాలు కుసుమలత, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఆడుదాం -ఆంధ్రా క్రీడలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో క్రీడాజ్యోతితో ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఆడుదాం -ఆంధ్రా సంభరాలలో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇదో చక్కని వేదిక అని కావున రిజిస్ట్రేసన్ చేయించుకున్న ప్రతి క్రీడాకారుడు సంభంధిత ఆటలలో ఆడి ప్రతిభను చాటుకోవాలని వారు తెలిపారు. అలాగే ముసలిమడుగు గ్రామంలో గ్రామ సర్పంచ్ జమిలాభీ, మండల పరిషత్ అధ్యక్షులు మాబాషా ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

# వాలెంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె

**నందికొట్కూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** తమకు ఉద్యోగ భద్రత కనీస వవేతనం రూ. 18 వేలు చేయాలని పట్టణంలోని 12 సచివాలయ పరిధిలోని వాలెంటీర్లు సమ్మెలోకి వెళుతున్నట్లుగా వాలెంటర్లు సచివాలయ అడ్మిన్లకు సమ్మె నోటీసులు అందజేశారు. మంగళవారం వాలెంటీర్లు మాట్లాడుతు వాలెంటీర్లను సచివాలయ పరిధిలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని, మ అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నామని ప్రభుత్వం వెంటనే స్పంధించి తమ సమస్యలను పరిష్కారించాలని 27వ తేదీ నుండి నియోజకవర్గంలోని వాలెంటీర్లు అందరు విధులను బహిస్కారించి సమ్మెలోకి వెళుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలెంటీర్లు నల్లమల ప్రేమ్‌కుమార్, గోపి, వలి, చిన్నతో పాటు పలువురు

# ప్రతిభను గుర్తించడానికే.. ఆడుదాం ఆంధ్ర..

## : కార్యక్రమాన్ని ప్రారంభించిన నగర మేయర్ బివై.రామయ్య



**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని నగర మేయర్ బివై.రామయ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమమును క్రీడాజ్యోతి(టార్చ్) వెలిగించి జాతీయ, క్రీడ పతాకాలను ఆవిష్కరించి నగర మేయర్ బి వై రామయ్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ క్రీడలను ప్రారంభించారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యా, వైద్యం, సంక్షేమం పై ఎక్కువ శాతం దృష్టి పెట్టడం జరిగిందన్నారు. దీనికి ముఖ్యఉద్దేశ్యం ఏమంటే ఈ దేశంలోనైనా జరిగే క్రీడల్లో ఆంధ్రాను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో పాల్గొనేందుకు మన జిల్లాలో 1,89,929 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులో పురుషులు 1,05,271, స్త్రీలు 42,973 మంది నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు రకాల క్రీడలైన కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ ప్రతిభ కనబరిచిన వారికి సుమారు రూ.12కోట్ల పారితోషికం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా వారికి ఇంకా చేయూతను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం వారికి శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 26 నుండి ప్రారంభించుకుంటున్నామని ఈ టెక్నాలజీ యుగంలో 15 ఏళ్లు నిండిన యువతను క్రీడల్లో ప్రోత్సహించి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతోనే ముందుకు సాగుతున్నమని, యువత క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకోవాలనేదే ప్రభుత్వం ప్రధానలక్ష్యమని అన్నారు. మామూలుగా అయితే ఒకటి లేక రెండు రకాల క్రీడలు నిర్వహిస్తారని కానీ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో మొత్తం 5 క్రీడాంశాల్లో క్రికెట్,వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ క్రీడల్లో పోటీలు క్షేత్రస్థాయిలో అనగా సచివాలయాల పరిధిలో, మండల స్థాయిలో, నియోజకవర్గస్థాయిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో కూడా జరిపి యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను బయటికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ను మన ముఖ్యమంత్రి నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఈరోజు నుండి అనగా డిసెంబర్ 26 నుండి ఫిబ్రవరి నెల 10వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సచివాలయ పరిధిలో గెలుపొందిన వారిని మండల స్థాయిలో కూడా పాల్గొనేలా చూస్తామని, మండల స్థాయిలో గెలుపొందిన వారిని నియోజకవర్గ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా చేస్తామన్నారు. నియోజకవర్గ స్థాయి నుండి గెలుపొందిన వారికి మన ముఖ్యమంత్రి క్యాష్ ప్రైస్ లు కూడా ఏర్పాటు చేశారని అన్నారు, సచివాలయ టీములు మండల స్థాయికి వెళ్ళేటప్పుడు ప్రతి క్రీడాకారునికి టీ షర్ట్ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటికే స్పోర్ట్స్ కు సంబంధించిన కిట్లను కూడా అందజేయడం జరిగిందన్నారు. రిజిస్టర్ చేసుకున్న ప్రతి క్రీడాకారుడు ఖచ్చితంగా క్రీడల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ఆడుదాం ఆంధ్రా బ్రాండ్ అంబాసిడర్ ఇండియా డెఫ్ టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపి వారిలో ఉన్న నేర్పును, ప్రతిభను వెలికి తీయడానికి చక్కని కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు, మున్సిపల్ సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఔలాద్ హుస్సేన్ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**బనగానపల్లె, డిసెంబర్26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మౌలాలిస్వామి కొండ కాలనీకి చెందిన ఔలాద్ హుస్సేన్ కర్నూలు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు వారి స్వగృహానికి వెళ్లి ఔలాద్‌హుస్సేన్ భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఔలాద్ కుటుంబ సభ్యులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే వెంట లియాఖత్, బాషా తదితరులు ఉన్నారు.

## ఎస్‌వి విద్యాసంస్థల ఆదినేత మృతికి ఘన నివాళ్లులు



**ఆత్మకూరు డిసెంబర్26, ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల ఆదినేత వెంకటేశ్వర రావు ఆనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున ఆకశ్మికంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పలువురు ప్రముఖులు నివాళ్లులు అర్పించేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. పట్టణంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణంలో వెంకటేశ్వరరావు బౌతికాయానికి నివాళ్లులు అర్పించేందుకు తెలుగుదేశం పార్టీ మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, పట్టణ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీదు, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, యువ నాయకులు శిలా ్ప కార్తీక్‌రెడ్డితో పాటు బిజెపి పార్టీ మైనార్టీ మహిళ విభాగం శ్రీశైలం నియోజకవర్గం మోమిన్ షబాన, పలువురు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి భరోసా కల్పించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## ఆడుదాం .. ఆంధ్రను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోడుమూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆడుదాం .. ఆంధ్రను కోడుమూరులో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. ముందుగా మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కోడుమూరులో ఆడుదాం ఆంధ్రను ఎమే ్మల్యే అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డారు. గ్రామ స్థాయిలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యంను వెలికితీయాలనే ఉద్ధేశ్యంతోనే ఈ కార్యక్రమాని ్న నిర్వహించారన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జరిగిన వివిధ ఆటలల్లో గెలిపొందిన విజేతలను తాలుకాస్థాయి, జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే ఆటల్లో పాల్గొనే అవకాశాలు ఏర్పడుతాయ న్నారు. ఈ క్రీడల వల్ల విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, తాహశీల్దార్ జయ్యన్న, స్థానిక వైకాపా నాయకులు లాయర్ ప్రభాకర్,

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి-బిసి



**అల్వకొండ (కోవెలకుంట్ల), డిశంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రా ్టని సర్వనాశము చేసి నేడు అటలు అడుదాం రండి అంటు అడవిడుపుతో కాలం క్షేపం చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎంఎల్ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బాబుష్యూర్టి గ్యారెంటీ కార్యక్రమములో బాగంగా మంగళవారము సంజామల మండలంలోని అల్వకొండ గ్రామం లో కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భముగా బిసి గ్రామంలో మహిళలు మంగళ హారతలు పట్టి పూల వర్షము కురిపిస్తు అహ్వానించారు. అనంతరము అయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ మహిళలకు సూపర్ సిక్సు పథకాలు గురించి వివరిస్తు ముందుకు సాగారు. ఈసందర్భము అయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఇక రోజులు లెక్క పెట్టుకోవాలని అన్నారు. నాడు 2019లో బైబైయ్ బాబు అన్నారు నేడు 2024లో పోవాలి జగన్ రావాలి బాబు అంటున్నారని చెప్పారు. అందుకు మీరు ఉన్న కొద్ది సమయంలో ప్రజల సొమ్ముతో ఏమి కోర్కెలున్నాయో అన్నింటినీ తీర్చుకోవాలని సూచించారు. తర్వాత మీకు అవకాశము రాదని చెప్పారు. మేము ఏర్పాటు చేయబోయో సూపర్ సిక్సు పథకాలను కాపీ కొట్టడానికి సిద్దము అయ్యారని అరోపించారు. మొదట్లో మేము సూపర్ సిక్సు పథకాల గురించి చెబితే అవహేళన చేశారని విమర్శించారు కానిసూపరు సిక్సు పథకాలు దెబ్బకు జగన్ వెన్నులో వనుకు అరంభము అయిందన్నారు. అందుకే మేముచేపట్టబోయో ఉచిత బస్సు ప్రయాణము అమలుతీరును అదికారులను ఇతర రాష్ట్రాలకు పంపే యత ్నము చేస్తున్నారని అన్నారు. మీరు ప్రవేశ పెట్టిన నవరత్నాలకు నవరంధ్రాలు పడ్డాయని అరోపించారు. అందుకే మేము చేపట్ట బోయో వాటిని గురించి పథకాల తీరును పరిశీలిస్తున్నారని చెప్పారు. మీ విదానాలు మీ ఎంఎల్ఎలకు నచ్చకనే మా పార్టీలోకి క్యూకట్టుతున్నారని చెప్పారు. త్వరలోఫ్యాన్‌కు రెక్కలు తిరిగా మూలకు పడుతుందని అరోపించారు.



## గత ప్రభుత్వంతో పోల్చుకుంటే వైసీపీ ప్రభుత్వం 100 శాతం బెటర్ : ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, డిసెంబరు 26, ప్రభాతవార్తః** గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 100 శాతం బెటరని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగనమోహన్‌రెడ్డి విద్య వైద్యరంగానికి పెద్దపీట వేశారని ఎమె ్మల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గడప గడపక మన ప్రభుత ్వం కార్యక్రమంలో డేనియల్‌పురంలో పాల్గొన్నారు. ముందుగా ప్రతి ఇంటా ఘనంగా స్వాగతం, ఆత్మీయ అదరణ, అత్మీయంగా పలకరింపులతో ముందుగా సాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడప మనప్రభుత్వానికి విశేష అదరణ లభిస్తుందని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారులకు సంబంధించిన బుక్‌లెట్‌ను ప్రజలకు అందించారు. టిడిపి నాయకుల ఐదు సంవత ్సరాల పాలనలో ప్రజల కష్టాలను పట్టించుకోకుండా పోయారని ఇప్పుడు ఎన్నికలు రావడంతో ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చి తప్పుడు ప్రచారాలు మొదలుపెట్టారని విమర్శించారు. వారిని నమ్మెపరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఎగరవేయడం తథ్యమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రెండవ పట్టణ అధ్యక్షులు పున్నాశేషయ్య, వైస్ చైర్మన్ పాంషావలి, వైసీపీ నాయకులు ఫైలెట్, పెద్ద మౌలాలి, అదిల్ వుశేన్, హతావుల్లాఖాన్, షరతుల్లా, అటోనగర్ జాకీర్, చింపింగ్ బ్రదర్స్ ఇమ్రాన్, రహిల్, మాబాష, చాంద్, ఆటో బాషా, కౌన్సిలర్ కృష్ణమోహన్, మేస చంద్రశేఖర్, కో-అప్షన్ సభ్యులు, సలాం, రహంతుల్లా, లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ ఆసుపత్రులు



**ఆదోని రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త** పట్టణంలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి నిర్లక్ష్య వైఖరితో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్ ్జ నీలకంతప్ప మండిపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నేటికాలంలో ప్రత్యక్ష దైవం వైద్యుడిగా భావించే రోజుల్లో ప్రజల అమాయకత్వాన్ని కార్పొరేట్ శక్తులు కాసుల పంటగా మార్చుకుంటున్నాయన్నారు. గత రెండుమూడ్రోజుల నుంచి ఓ ప్రముఖ కార్పొరేట్ వైద్యశాలలో జరిగిన సంఘటన ఆసుపత్రి నిర్లక్ష్యం వహించిందని మృతుని బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళన చేశారని ఈ సంఘటన పట్టణ ప్రజలను ఆందోళనకు గురి చేసిందన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కార్పొరేట్ వైద్యశాలలు కాసుల పంటగా మార్చుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్య నిర్వాహణ అధ్యక్షులు దిలీప్‌దోకా, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మారుతిరావు, కార్యదర్శి సాయినాథ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు సుంకన్న తదితరులున్నారు.

## వైభవంగా కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాలు

**కొలిమిగుండ్ల, డిసెంబర్26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నాయినిపల్లె గ్రామ రహదారిలో వెలసిన కాశిరెడ్డినాయన ఆలయంలో మంగళవారం స్వామివారి ఆరాధన మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ప్రముఖ పారిశ్రామికవేత్త పేరం బయ్యపురెడ్డి, పేరం నందకిషోర్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ కోవెలకుంట్ల సమితి ప్రెసిడెంట్ మీర్జాపురం నారాయణరెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి, ప్రముఖ ఆధ్యాతికవేత్త వై.వి.ఎస్.నారాయణరెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, పల్లె సుదర్శన్‌రెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు ఆరాధానోత్సవాల్లో పాల్గొని కాశిరెడ్డినాయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామివారి ఆలయంలో జ్యోతి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించి భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక చింతన తోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని సాయినాథ మినరల్స్ అధినేత పేరం బయ్యప ్రరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.





## ఆటలను ఆడండి..ఆరోగ్యంగా ఉండండి

### - క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన సిఎం

### - ఆడుదాం ఆంధ్రా ఉద్దేశ్యం ఇదే : ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆటలు ఆడండి.. ఆరోగ్యంగా ఉండండి అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ఆడుదాం ఆంధ్రా ముఖ్య ఉద్దేశం ఇదేఅంటూ ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం, రాంపురం గ్రామంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ప్రారంభించారు. ముందుగా ఎంఎల్ఏ కు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి ఈ పోటీలను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉండే క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఈ క్రీడాపోటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గస్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు రూ.35 వేలు, జిల్లాస్థాయిలో రూ.60 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.5 లక్షలు అదేవిధంగా ద్వితీయ బహుమతులు కూడా అందజేస్తున్నట్లు వెల ్లడించారు. నేటినుండి ఫిబ్రవరి 3వ తారీఖు వరకు ఈపోటీలు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నారాయణమూర్తి, డిపిఓ నాగరాజునాయుడు, డిఈఓ రంగారెడ్డి, శీను, తహశిల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, ఎంపిడిఓ మణిమంజరి, ఈఓ నాగరాజు, ఎంఈఓలు మొయినుద్దీన్, రాఘన్న, సర్పంచ్ భీమయ్య, మల్లికార్జున, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, రాఘవేంద్రాచారి, ఉప సర్పంచ్ పరమేష్, వీరనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం

### – ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, డిసెంబర్26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ పర్యవేక్షణాధికారి ఎంఈవో స్వరూపరాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రిబ్బన్ కట్‌చేసి క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్‌వేసి ఆటను ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బ్యాటింగ్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి తోడ్పాడతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే నిలబడిపోతుందని ఊరురా పండుగ వాతావరణంలో జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో ఆణిముత్యాలను వెలకితీసి వారిని ప్రపంచానికి పరిచయడం ఒక ఎత్తయితే వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ ్య సమస్యలు దూరమైపోతాయన్నదే దీని యొక్క ఉద్దేశ్యమని అన్నారు. ఆడుదాం ఆంధ్రా మనందరి ఆట అని ఊరురా పాల్గొనే గొప్ప పండుగకు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రతి ఊరులో జరిగే ఈ కార్యక్రమం ద్వారా వ్యాయామం, క్రీడల వల్ల ప్రతి మనిషికి ఆరోగ్యపరంగా మేలు జరుగుతుందని ఈ టోర్నీ ప్రతి గ్రామంలోను అవగాహన కార్యక్రమంలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శివరామయ్య, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహిద్, అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహమ్మద్ హుసే ్సన్, గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్, వైసీపీ నాయకులు, కార ్యకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించిన వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్26, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని పలుకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, నంద్యాల జిల్లా వైకాపా యువజన విభాగం గుండం నాగేశ్వరరెడ్డిలతోపాటు సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్యల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రతి చోట క్రీడా సంబరాలు జరుగుతున్నయన్నారు. ఈ కార్యక్రమం దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలబడిపోతుందని అలాగే ఊరురా పండుగ వాతావరణం నెలకొందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో అందరు పాల్గొనే ఒక గొప్ప పండుగగా చరిత్రలోనే నిలబడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారుల్లో వారిలోని ప్రతిభను గుర్తించి అలాంటి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒక విషయమైతే ఈ కార్యక్రమం వల్ల క్రీడాకారులకు వ్యాయామం అయినట్లు అవుతుందని తద్వారా పలు ఆరోగ్య సమస్యలు దూరమవుతాయన్నది మరోక ఉద్దేశ్యమని గుండం శేషిరెడ్డి పేర్కొన్నారు. అలాగే ఆడుదాం ఆంధ్రా మనందరి ఆట అని ఇది ఊరురా పాల్గొనే గొప్ప పండుగ లాంటిందని ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని తద్వారా క్రీడాకారులకు ఆరోగ్యపరంగా, మానసికంగా ఎంతో మేలును చేకూరుస్తుందని అలాగే ఈ టోర్నీ ప్రతి గ్రామంలోను అవగాహన కార్యక్రమంలాగా కూడా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటసుబ్బారెడ్డి, మండ్ల భూపాల్‌రెడ్డి, పుల్లారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## థెరిస్సామ్మకు ఘనంగా నివాళి



**కర్నూలు విద్య, డిసెంబరు 26, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాల యందు జార్జి విద్యాసంస్థల అధినేత ఆదిమూలపు థెరిస్సా మ్మ ప్రథమ వర్థంతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మైపర్ కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ థెరిస్సా మ్మ విద్యారంగం కొరకు చేసిన సేవలను గురించి తెలియజేశారు. కర్నూలు, మార్కాపురం యందు ఎనో ్న విద్యాసంస్థలను నెలకొల్పి విద్యాసంస్థల యందు విద్యాభ్యాసం అవకాశం కల్పించడం జరిగింది. ఈసందర ్భంగా ఆమె విద్యారంగం కొరకు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల ఆకాడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి, కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ ఎప్పుడన్నా..



**ఆదోని, డిసెంబరు 26, ప్రభాతవార్త** సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ ఎప్పుడు జగనన్న అని సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఏసి ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, నాయకులు రాజు, మహమ్మద్ రఫీ, నాగరత్నమ్మ, గౌస్, నాగవేణి, నరసింహులు, మల్లికార్జున, భాస్కర్, మధుమోహన్, సుధాకర్, దాదా భాష, సోమేశ్వరి, మన్సూర్, వినోద్, సిఐటియు నాగరాజు, నాగేశ్వరరావులు ప్రశ్నించారు. జెఏసి సహకారంతో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమెమ బిక్షాటన కార్యక్రమం ద్వారా మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెసెంజర్లు 16ఏళ్లుగా మండల విద్యా కార్యాలయాలలో పని చేస్తున్నారని రెగ్యులరైజేషన్ చేయాలని గత 8ఏళ్ల నుండి వేతనాలలో ఒక పైసా కూడా వేతనం పెంచలేదన్నారు. మెసెంజర్స్ పిఏబిలో చేర్చాలని 2009లో నుండి సర్వీస్ వాళ్లని రెగ్యులర్ చేశారన్నారు. మెసెంజర్‌లో 2006నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారన్నారు. కేవలం 10మందిని రెగ్యులర్ చేయడం, మండల విద్యాశాఖలో పనిచేసే మెసెంజర్లు(అటెండర్స్) వీళ్లను రెగ్యులర్ జాబితాలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. జెఏసి ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ అధికారులు, విద్యాశాఖ మంత్రులు గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉధృతంగా మారుతుందని హెచ్చరించారు. వీరికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.